Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...

11వ వార్షికోత్సవం 2016 - 2026

మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం 22/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## తహసీల్దార్ ఆఫీస్ తనిఖీకి వెళ్లిన మంత్రి..

**⏭| టాయిలెట్ దుస్థితి చూసి శుభ్రం**

**టి మీడియా , ఆగస్టు 21, నాగర్‌కర్నూల్ :**

జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఆకస్మిక తనిఖీకి వచ్చిన తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు.. తహసీల్దార్ కార్యాలయంలోని వాష్‌రూమ్‌ను పరిశీలించారు. అది తీవ్ర అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయంలో కనీస పరిశుభ్రత పాటించకపోవడంపై అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జూపల్లి.. స్వయంగా నీళ్లు చల్లి టాయిలెట్‌ను శుభ్రం



చేశారు. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ కార్యాలయం ఇలా అపరిశుభ్రంగా ఉంటే ఎలా అంటూ ప్రశ్నించారు. మంత్రి స్వయంగా టాయిలెట్ శుభ్రం చేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## రోడ్డు పక్కనే నూతి, ఆదమరిస్తే అంతే సంగతి



**⏭| రహదారి వెంట బావులతో పొంచి ఉన్న ముప్పు**

**⏭| కనిపించని రోడ్డు మలుపు సూచిక బోర్డులు**

**టి మీడియా , ఆగస్టు 21, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రధాన రహదారులపై గుంతలు, సూచిక బోర్డులు లేక ప్రమాదకర మలుపుల వల్ల నిత్యం ఎక్కడో ఓ చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటికి తోడు రహదారిని ఆనుకొని ఉన్న బావులతో మరింత ముప్పు పొంచి ఉంటోంది. చుట్టూ రక్షణ కంచెలు లేని బావులు పొదల చాటున నోరు తెరుచుకొని కాపు కాస్తున్నాయి. వాహనదారులు ఏ మాత్రం అప్రమత్తంగా లేకపోయినా వాటికి బలి కావాల్సిందే! గతంలో ఇలాంటి బావుల్లో పడి పలువురు మరణించిన ఘటనలూ ఎన్నో ఉన్నాయి. రెండు రోజుల కింద సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మండలం అప్పన్నపల్లి గ్రామ శివారులో ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న బావిలోకి దూసుకెళ్లింది. (మిగతా2లో)

# రాయదుర్గంలో ఎకరా రూ.264 కోట్లు

**⏭| గత రికార్డులు బ్రేక్?**

**టి మీడియా , ఆగస్టు 21, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్? నగరంలోని రాయదుర్గంలో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తా ప్రాంతంలోని సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రికార్డు స్థాయిలో రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో ఈ సంవత్సరం మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. 3 నెలల క్రితంతో పోలిస్తే రూ.27 కోట్లు అధికంగా లభించినట్లయింది.

టీజీఐఐసీ భూముల వేలంలో రికార్డు ధర రాయదుర్గంలోని పాన్‌మక్తాలో 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ వేలం నిర్వహించింది. రూ.10కోట్లు చెల్లించి పలు స్థిరాస్తి సంస్థలు ఆన్ లైన్ బిడ్డింగ్?లో పాల్గొన్నాయి. ప్రారంభ ధర రూ.175 కోట్ల నుంచి బిడ్డింగ్ ప్రారంభమైంది. కనీసం కోటి రూపాయలు అధికంగా బిడ్డింగ్ వేయాల్సి ఉండటంతో పలు సంస్థలు పోటీపడి



మరి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్?ఎన్? రియాల్టీ కంపెనీ రూ.264 కోట్లు అధికంగా బిడ్డింగ్ దాఖలు చేయడంతో ఆ కంపెనీని టీజీఐఐసీ అధికారులు ఎంపిక చేశారు. దీంతో టీజీఐఐసీకి రూ.1381 కోట్లు ఆదాయం సమకూరినట్లయింది. ఐటీ కారిడార్ కావడంతో ఆ ప్రాంతంలో భూమికి ఎంతో విలువ ఉంది. ఇప్పటికే పలు బహుళ అంతస్థుల భవనాల్లో అంతర్జాతీయ కంపెనీల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. జీసీసీ, ఐటీ కంపెనీలు, ఇతర కార్పొరేట్ కార్యాలయాలు పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయి.

**ఇక్కడ భూములకు భారీ డిమాండ్?కు కారణమిదే**

రాయదుర్గం ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలుండటంతో (మిగతా2లో)

## నౌకలను హైజాక్ చేసిన సముద్రపు దొంగలు



**⏭| షిప్‌లో 22 మంది భారతీయులు!**

**టి మీడియా , ఆగస్టు 21, ఢిల్లీ బ్యూరో :**

సోమాలియా, యెమెన్ తీరాల్లో వేర్వేరు ఘటనల్లో రెండు కార్గో నౌకలు హైజాక్ అయ్యాయి. ఈ ఘటనల్లో మొత్తం 22 మంది భారతీయులు ఉన్నట్లు షిప్పింగ్ మంత్రిత్వ శాఖకు చెందిన ఒక సీనియర్ అధికారి శుక్రవారం తెలిపారు. భారత సిబ్బంది సురక్షితంగా ఉన్నారని ఆయన వివరించారు.

**యెమెన్ నౌక హైజాక్?– షిప్?లో 16 మంది భారతీయులు**

ఎరిట్రియా జెండా కలిగిన 'ఎం టి సిబు 1' అనే చమురు ఉత్పత్తుల ట్యాంకర్‌ను ఆగస్టు 20న యెమెన్ తీరానికి సుమారు 30 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న ఏడెన్ గల్ఫ్‌లో సాయుధ సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. ఈ నౌకలో 16 మంది భారతీయులు, ఒక సిరియా జాతీయుడు, ఒక సూడాన్ జాతీయుడు, ఒక ఇరాక్ జాతీయుడు, మరొక గుర్తింపు లేని నావికుడు సహా మొత్తం 20 మంది సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతం ఆరుగురు సాయుధ సముద్రపు దొంగలు నౌకలో ఉన్నారని, దానిని తమ నియంత్రణలోకి తీసుకున్నారని అధికారులు తెలిపారు.

కార్గో నౌకను హైజాక్ చేసిన సముద్రపు దొంగలు

తుర్కియే నుంచి సోమాలియా రాజధాని మొగడిషూకు వెళ్తున్న 'లుటుఫ్' అనే కార్గో నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. కామెరూన్ పతాకంతో ప్రయాణిస్తున్న ఈ నౌకలో మొత్తం 10 మంది సిబ్బంది ఉండగా, వారిలో ఆరుగురు భారతీయులు, మిగిలిన వారు తుర్కియే, జార్జియా, సెర్బియా దేశాలకు చెందినవారు ఉన్నారు. సోమాలియా తీరంలో సుమారు ఎనిమిది మంది దొంగలు ఈ నౌకను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. నౌక వద్దకు ఓ చిన్న పడవ వచ్చి వెళ్లిన తర్వాత ఆ ప్రాంతంలో వైమానిక దాడి జరిగిందని, అయితే ఆ దాడి ఎవరు చేశారనే దానిపై స్పష్టత రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

**ఇదీ జరిగింది**

సోమాలియా తీరంలో కామెరూన్ పతాకంతో వెళ్తోన్న 'లుటుఫ్' అనే కార్గో నౌక హైజాక్ అయ్యింది. సోమవారం పుంట్‌లాండ్ పరిధిలోని ఈల్ జిల్లా మర్రాయా తీరానికి సుమారు 3.5 నాటికల్ మైళ్ల దూరంలో సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. ఈ నౌక 'పోలార్ మూవ్‌మెంట్ షిప్పింగ్' అనే సంస్థకు చెందినది. తుర్కియే ఆయుధాలను తరలిస్తోన్న ఆ నౌకలో 10 మంది సిబ్బంది ఉండగా, వారిలో ఆరుగురు భారతీయులే అని స్థానిక అధికారులు వెల్లడించారు. (మిగతా2లో)

## పెల్లెట్ గన్ బాధితుడి ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్





**⏭| ఆరు గంటల ధర్నా ముగించిన రాహుల్ గాంధీ**

**టి మీడియా , ఆగస్టు 21, ఢిల్లీ బ్యూరో :**

ఢిల్లీలో పెల్లెట్ గన్ షెల్లింగ్‌తో తీవ్రంగా గాయపడిన బాధితుడి కేసులో కీలక పరిణామం జరిగింది. పెల్లెట్ గన్ షెల్లింగ్ బాధితుడి ఫిర్యాదును ఢిల్లీ పోలీసులు ఎట్టకేలకు స్వీకరించారు. బాధితుడు సాహిల్ లోచవ్ ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పెల్లెట్ గన్ బాధితుడు సాహిల్ లోచవ్ కొంతకాలంగా తనపై జరిగిన దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా, అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి ఆయన పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్ వెలుపల భారీ నిరసన దీక్ష చేపట్టారు. దాదాపు ఆరు గంటల పాటు నిరసన కొనసాగింది. సాహిల్ లోచవ్, ఆయన తల్లితో కలిసి మందిర్ మార్గ్ పోలీసు స్టేషన్‌కు వెళ్లిన రాహుల్ గాంధీ, అక్కడ స్పందన కరువవడంతో పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌కు చేరుకుని నిరసన దీక్ష చేపట్టారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు అక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చివరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుతో రాహుల్ గాంధీ నిరసనను విరమించారు.

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, జులై 20న జరిగిన ఘటనలో పోలీసుల చర్యల వల్ల సాహిల్ శరీరంలోకి పెల్లెట్ షెల్స్ దూసుకెళ్లాయని ఆరోపించారు. అతని కంటిలో షెల్స్ దూసుకుపోయి చూపు కోల్పోయాడని ఎయిమ్స్ వైద్యుల నివేదికలు చెబుతున్నాయని, గుండె సమీపంలో కూడా షెల్స్ ఉన్నాయని వివరించారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత రాహులు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది న్యాయం వైపు వేసిన తొలి అడుగుగా అభివర్ణించారు. బాధితుడు గత నెల రోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంశాఖ, ఉన్నతాధికారుల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, బాధితులకు న్యాయం జరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## సీజేపీ కార్యకర్తలను కొట్టి..

**⏭| తరిమేసిన గ్రామస్థులు..**

**టి మీడియా , ఆగస్టు 21 , జైపూర్:**

కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలకు రాజస్థాన్‌లో చేదు అనుభవం ఎదురైంది. జైపూర్ జిల్లాలోని రాంపురా కన్వర్‌పురా గ్రామంలోని స్కూల్‌ను తనిఖీ చేసేందుకు సీజేపీ కార్యకర్తలు వెళ్తారు. అయితే ఆ పార్టీ కార్యకర్తలు ఊరిలోకి ప్రవేశిస్తున్న సమయంలో స్థానికులు వారిపై తిరగబడ్డారు. సీజేపీ కార్యకర్తలను గ్రామస్థులు వెనక్కి నెట్టి పంపించారు. ఆ సమయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. స్కూల్ ఠీక్ కరో ప్రచారంలో భాగంగా సీజేపీ కార్యకర్తలు ఆ గ్రామాన్ని విజిట్ చేశారు. గ్రామంలోకి ప్రవేశించిన ప్రధాన (మిగతా2లో)





# రాయదుర్గంలో ఎకరా రూ.264 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

బహుళజాతి కంపెనీలు కార్యాలయాల ఏర్పాటు కోసం లీజు, లేదా అద్దెకు తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. బెంగళూరు, పుణె, ముంబయి, ఢిల్లీతో పోలిస్తే కాస్ట్ ఆఫ్ లివింగ్ తక్కువగా ఉండటం, మానవ వనరుల లభ్యత ఎక్కువగా ఉండటంతో జీసీసీలు, డేటా సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. దీంతో స్థిరాస్తి సంస్థలు విశాలమైన స్థలాలు కొనుగోలు చేసి భారీ ఆకాశహర్మ్యాలను నిర్మించి లీజుకు ఇస్తున్నాయి. టీజీఐఐసీ వేలం వేసే భూములకు సంబంధించి వివాదాలు ఉండవనే ఉద్దేశంతో స్థిరాస్తి సంస్థలు విలువైన భూములను దక్కించుకోవడానికి పోటీ పడుతున్నాయి. దీంతో ఎకరం ధర గత రికార్డు బద్దలుకొట్టి రూ.264 కోట్ల పలికింది.

# సీజేపీ కార్యకర్తలను కొట్టి..

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డును గ్రామస్థులు మూసివేయడంతో సీజేపీ కార్యకర్తలతో గలాటా జరిగింది. సీజేపీ కార్యకర్తలపై చేయి చేసుకుని, వారిని ఊరి నుంచి తరిమేశారు. కొన్ని వాహనాలు ధ్వంసం అయ్యాయి. గ్రామస్థులకు బీజేపీ వర్కర్లు తోడైనట్లు తెలుస్తోంది. స్కూల్‌ను తామే రిపేర్ చేసుకుంటాని, తమకు నిధులు వచ్చాయని గ్రామస్థులు చెప్పారు.సీజేపీకి వ్యతిరేకంగా స్కూల్ ముందు బైఠాయించి, గ్రామస్థులు నినాదాలు చేశారు. ప్రస్తుతం స్కూల్ బాగాలేకపోవడంతో.. సమీపంలోని గోవుల కొట్టంలో క్లాసులను నిర్వహిస్తున్నారు.

# ట్రాన్స్‌జెండర్ అని చెప్పి ఇంట్లోకి ప్రవేశించి..



**● మహిళను రేప్ చేశాడు**

**టి మీడియా , ఆగస్టు 21, ఢిల్లీ బ్యూరో :**

ముంబైలో 28 ఏళ్ల వ్యక్తి ట్రాన్స్‌జెండర్ అని చెప్పి ఓ ఇంట్లోకి ప్రవేశించాడు. చెడు దృష్టి తీసివేస్తానని చెప్పి ఆ ఇంట్లో ఉన్న మహిళను నమ్మించాడు. ఆ ట్రాన్స్‌జెండర్ ఇంట్లో అడుగుపెట్టి బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించాడు. ఆ తర్వాత అకస్మాత్తుగా మహిళను రేప్ చేశాడు. ఈ ఘటన పోవాయిలో జరిగింది. నిందితుడిని అనిల్ శేష్‌రావ్ షిండేగా గుర్తించారు. ఆగస్టు 18వ తేదీన ఈ ఘటన జరిగింది. దిష్టి తీసివేస్తానని చెప్పిన ఆ ట్రాన్స్‌జెండర్ బాధితురాలిపై భౌతికంగా దాడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పోవాయి పోలీసు స్టేషన్‌లో లైంగిక దాడి కేసు నమోదు చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫూటేజ్‌ను చెక్ చేస్తున్నారు. నిందితుడిని ట్రాక్ చేస్తున్నారు. చీర కట్టుకుని వెళ్తున్న అతను.. ఓ ఆటోరిక్షాలో థానేలోని ఖారేగావ్ మురికివాడలోకి ప్రవేశించాడు. అయితే ఆ నిందితుడి పోలీసులు అరెస్టు చేశారు. ట్రాన్స్‌జెండర్‌గానే కాకుండా ఓ బిచ్చగాడిగా కూడా నిందితుడు వేషం వేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులను ఇంట్లోకి ప్రవేశం కల్పించరాదన్నారు.

# కారు డిక్కీలో మూట..



**● ఓపెన్ చేసి చూస్తే - షాక్ అయ్యే సీన్**

**టి మీడియా , ఆగస్టు 21, హైదరాబాద్ బ్యూరో :**

కారు డిక్కీలో మహిళ మృతదేహం కలకలం రేపింది. మహిళను అతికిరాతకంగా చంపి మూటకట్టి కారులో వదిలేశాడు ఓ ఉన్మాది. హత్యకు గురైన మూడు రోజుల తర్వాత ఆ మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు విచారణ చేపట్టారు. అసలు ఆ హంతకుడు ఎవరూ..! మృతి చెందిన మహిళా ఎవరూ..! ఎందుకు హత్య చేశారు..! ఎందుకలా మృతదేహాన్ని మూటకట్టి కార్ లో వదిలి వెళ్లారు..! అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది.ఈ దారుణ సంఘటన కరీంనగర్ -- వరంగల్ మధ్య రహదారి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగింది. నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశంలో గత మూడు రోజుల నుండి కారు పార్కింగ్ చేసి ఉంది.. గురువారం సాయంత్రం ఆ కారు నుండి దుర్వాసనతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఆ కారు నెంబర్ ఆధారంగా ఓనర్ ఎల్కతుర్తికి చెందిన సురేందర్ గా గుర్తించి అతన్ని వెంటనే పిలిపించారు.. ఈ క్రమంలో సురేందర్ కొద్దిరోజుల క్రితం ఇదే ప్రాంతానికి చెందిన ఒక సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ వినోద్ కు కారు అద్దెకు ఇచ్చినట్లుగా చెప్పాడు.. అతని వద్ద ఉన్న మరో తాళంతో కారు డిక్కీ ఓపెన్ చేయడంతో అంతా షాక్ అయ్యే సీన్ కనిపించింది. కారు డిక్కీలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఆమెను చంపి మూటకట్టి కారుతో సహా అక్కడ వదిలేశారు.. గ్రామ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారుఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టిన పోలీసులు.. మృతురాలు గోదావరిఖనికి చెందిన మానసగా గుర్తించారు.. ఈ హత్య కరీంనగర్ లో జరిగినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. వివాహిత ఎలా హత్యకు గురైంది..! ఎవరు చంపారు..! శవంతో 70 కి.మీ ట్రావెల్ చేసి కారును ఇక్కడికి తీసుకువచ్చి నిర్మాణ ప్రదేశంలో వదిలి వెళ్ళింది ఎవరు..! అనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతుంది. మానసను కరీంనగర్ లో హత్య చేసి, ఆపై మృతదేహాన్ని మూటకట్టి కార్ లో పెట్టారు. అక్కడే కార్ డిక్కీలో పెట్టి డిస్పోజ్ చేయడానికి ప్రయత్నించినట్లు తెలిసింది. మృతురాలి తల్లిదండ్రుల నుండి పిర్యాదు తీసుకుని పోలీసులు విచారస్తున్నారు. ఈ హత్య ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న వినోద్ అనే యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని అన్ని కోణాల్లో విచారిస్తున్నారు.. కార్యదర్శి పిర్యాదు మేరకు మర్డర్ కేసు ఐపీసీ సెక్షన్లు 302 , 201 కింద నమోదుచేసి ఇన్వెస్టిగేషన్ స్టార్ట్ చేశామని ఐజూ దారా కవిత తెలిపారు.

# రోడ్డు పక్కనే నూతి, ఆదమరిస్తే అంతే సంగతి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా దంపతులు మృతి చెందడం అందరినీ కలచివేసింది.



పదిలో మూడింటికే రక్షణ కంచె ఉమ్మడి వరంగల్? జిల్లాలో ఈ తరహా బావులు కోకొల్లలుగా ఉన్నాయి. పైన కనిపిస్తున్నది మహబూబాబాద్ నుంచి నర్సింహులపేటకు వెళ్లే ప్రధాన రహదారి. రామన్నగూడెం నుంచి ముంగిమడుగు గ్రామాలకు మధ్యలో ఉంది. ఈ ప్రమాదకరమైన బావికి చుట్టూ గోడలు కానీ, రక్షణ కంచెలు గానీ ఏమీ లేవు. ఇలాంటి బావులు ఈ రహదారి వెంట దాదాపు పది వరకు ఉండగా కేవలం మూడింటికి మాత్రమే కంచెలున్నాయి.

**పొదలతో కనిపించని బావులు**

వరంగల్? నుంచి ఖమ్మం వెళ్లే నేషనల్ హైవేపై దంతాలపల్లి మండలంలో పోలీస్? స్టేషన్?కు ఎదురుగా రోడ్డును ఆనుకొని ఓ వ్యవసాయ బావి ఉంది. చుట్టూ రక్షణ లేకపోవడంతో పాటు బావి కనిపించకుండా పొదలతో నిండిపోయింది. వాహనాలు అదుపుతప్పినా, డ్రైవర్ ఆదమరిచినా ప్రాణనష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అలాగే మొగిలిచెర్ల నుంచి కురవికి వెళ్లే రోడ్డు వెడల్పు తక్కువగా ఉంది. పలు చోట్ల ప్రమాదకరంగా మూలమలుపులు ఉన్నాయి. వీటికి తోడు రహదారిని ఆనుకొని అక్కడక్కడ వ్యవసాయ బావులతో ముప్పు పొంచి ఉంది.

**ఇటీవల సంఘనలు**

మహబూబాబాద్ నుంచి డోర్నకల్ వెళ్లే రహదారిపై బలపాల సమీపంలో రెండు వ్యవసాయ బావులు ఉన్నాయి. ఇటీవల పశువులు పోట్లాడుకుంటూ ఓ నూతిలో పడి రెండు మూగజీవులు మృత్యువాతపడ్డాయి.కురవి నుంచి తట్టుపల్లి, నేరడను కలిపే రహదారి పక్కనఒక వ్యవసాయ బావి ఉంది. అక్కడ ఉన్న మూలములుపు? కారణంగా ఆ బావి చాలా దగ్గరకు వెళ్తేగానీ కనిపించదు. రాయినిపట్నం క్రాస్‌రోడ్, తట్టుపల్లి మధ్య ఉన్న రోడ్డు పక్కన కూడా ఇలాంటి ప్రమాదకరమైన ఓ పాత బావి ఉంది.సుమారు ఏడాది కిందట నెల్లికుదురు మండలానికి చెందిన మల్లయ్య అనే రైతు ట్రాక్టర్?పై రాత్రిపూట ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం సమీపంలో రహదారి పక్కన ఉన్న వ్యవసాయ బావిలో ట్రాక్టర్ అదుపు తప్పి పడిపోవడంతో అన్నదాత తీవ్ర గాయాలపాలయ్యారు. అయినా ఇప్పటికీ అక్కడ ఎటువంటి భద్రతా చర్యలూ చేపట్టలేదు. ముత్యాలమ్మ చెరువు కట్ట వెంబడి ఉన్న రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వాహనం వస్తే తప్పనిసరిగా ఆగాల్సి వస్తోంది. ఒక్క క్షణం అజాగ్రత్తగా ఉన్నా వాహనం చెరువులో పడిపోయే ప్రమాదం ఉంది.

కురవి నుంచి నల్లెల్లకు వెళ్లే రహదారి పక్కన పూడ్చకుండా వదిలేసిన ఒక పాత బావి ఉంది. ప్రస్తుతం దాన్ని కప్పుకుంటూ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి.

పాటించాల్సిన భద్రతా చర్యలు :

రహదారుల పక్కన ఉన్న బావుల వద్ద రేడియంతో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి,ప్రమాదకరమైన బావుల చుట్టూ కంచెలు, రక్షణ గోడలను నిర్మించాలి,బావుల చుట్టూ పెరిగిన పొదలను తొలగించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి,ప్రమాదకరమైన మలుపుల వద్ద డ్రైవర్లు అతివేగంతో వాహనాలు నడపకూడదు.

# నౌకలను హైజాక్ చేసిన సముద్రపు దొంగలు

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన వారు తుర్కియే, జార్జియా, సెర్బియాకు చెందినవారు. మొగడిషులోని సైనిక శిక్షణా కేంద్రానికి ఆయుధాలు, కమ్యూనికేషన్, శాటిలైట్ పరికరాలను తరలిస్తుండగా సోమాలియాలో సముద్రపు దొంగలు హైజాక్ చేశారన్నారు. అయితే, ఈ తీవ్ర ఘటనపై తుర్కియే అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

సుమారు ఎనిమిది మంది సముద్రపు దొంగల బృందం ఈ నౌకను పుంట్‌లాండ్‌లోని దంగోరోయో జిల్లా పరిధిలో ఉన్న గర్మాల్ తీరం వైపు బలవంతంగా తరలించినట్లు తెలుస్తోంది. గతంలో ఏప్రిల్ 26న జరిగిన 'ఎమ్/వి స్వార్డ్' నౌక హైజాక్‌కు పాల్పడిన ముఠాతో ఈ దొంగలకు సంబంధాలు ఉన్నాయని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా, హైజాక్ సమాచారం అందిన వెంటనే తుర్కియేకు చెందిన రెండు నౌకలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. అలాగే తుర్కియేకు చెందిన డ్రోన్లు, హెలికాప్టర్లు నిరంతరం ఆ నౌక కదలికలను గగనతలం నుంచి పర్యవేక్షించాయి.

"ఏకే-47 రకం ఆయుధాలతో రెండు చిన్న పడవల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎనిమిది మంది సముద్రపు దొంగలు ఈ నౌకలోకి ప్రవేశించినట్లు సమాచారం. సిబ్బంది మొదట నౌకలోని ప్రధాన భాగంలో సమావేశమయ్యారు. అయితే, సముద్రపు దొంగలు లోపలికి ప్రవేశించి ఆ తర్వాత వారిని నౌక వంతెన వద్దకు తీసుకువచ్చారు. ప్రస్తుతం నౌక సముద్రపు దొంగల నియంత్రణలో ఉంది. ఇప్పటివరకు నావికులకు ఎటువంటి గాయాలు జరిగినట్లు సమాచారం లేదు." అని అధికారులు తెలిపారు.

**వైమానిక దాడితో హైజాక్?కు సంబంధం ఉందా?**

కాగా, హైజాక్ జరిగిన మరుసటి రోజు ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇద్దరు వ్యక్తులతో కూడిన ఒక చిన్న పడవ హైజాక్ అయిన నౌక వద్దకు వెళ్లి, అక్కడ ఉన్న దొంగలకు సోమాలియాలో ప్రాచుర్యం పొందిన 'ఖాత్' (ఒక రకమైన మత్తు పదార్థం)ను అందించింది. అయితే ఆ పడవ తిరిగి తీరానికి చేరుకున్న కొద్దిసేపటికే అక్కడ తీవ్రమైన వైమానిక దాడి జరిగింది. ఈ దాడిలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ దాడి ఎవరు చేశారు? మరణించిన వారికి హైజాక్‌తో సంబంధం ఉందా అనే విషయాలు తెలియాల్సి ఉంది. ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

# అమెరికాలో కూలిన చార్టర్ విమానం

**● 8 మంది మృతి**

**టి మీడియా , ఆగస్టు 21, ఢిల్లీ బ్యూరో :**

అమెరికాలోని వెస్టర్న్ అలాస్కాలో గురువారం ఘోర విమాన ప్రమాదం జరిగింది. 8 మందితో వెళ్తున్న చార్టర్? విమానం కూలిపోవడంతో అందులో ఉన్న ప్రయాణికులంతా మరణించారు. ఈ మేరకు అమెరికా రక్షణ శాఖ ధ్రువీకరించింది. అలస్కాలోని యాంకరేజ్‌కు పశ్చిమాన సుమారు 450 మైళ్ల (725 కి.మీ.) దూరంలో ఉన్న కేప్ న్యూన్‌హామ్ లాంగ్ రేంజ్ రాడార్ సైట్ ఎయిర్?పోర్ట్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు అలస్కా రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ తెలిపింది.



ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్?ఏఏ) వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రమాదానికి గురైన విమానం యాంకరేజ్ నుంచి బయలుదేరి, కేప్ న్యూన్‌హామ్ వైపు వెళుతుండగా స్థానిక కాలమానం ప్రకారం గురువారం మధ్యాహ్నం 12:15 గంటలకు కూలిపోయింది. విమానంలో ఇద్దరు పైలట్లు, ఆరుగురు ప్రయాణికులు ఉన్నారని నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ అలస్కా ప్రాంతీయ చీఫ్ క్లింట్ జాన్సన్ చెప్పారు.

'బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం'

మరోవైపు, ఈ ఘటనపై అలాస్కా కమాండ్ కమాండర్, యూఎస్ ఎయిర్?ఫోర్స్ లెఫ్టినెంట్ జనరల్ రాబర్ట్ డేవిస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "మా మిలిటరీ కుటుంబానికి, మేము సేవలు అందిస్తున్న స్థానిక వర్గాలకు ఇది తీరని లోటు" అని రాబర్ట్ డేవిస్ పేర్కొన్నారు. ఈ ప్రమాద బాధితులను "క్లిష్టమైన వాతావరణంలో ఒక కీలకమైన మిషన్‌ను నిర్వహిస్తున్న అంకితభావం గల నిపుణులు" అని డేవిస్? అభివర్ణించారు. ఈ విపత్కర సమయంలో వారి కుటుంబాలకు, స్నేహితులకు, సహచరులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

మరోవైపు, విమాన ప్రమాద ఘటనపై అలస్కా సీనియర్ సెనేటర్ లీసా ముర్కోవ్‌స్కీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబానికి అండగా ఉంటామని ఎక్స్? వేదికగా వెల్లడించారు. "కేప్ న్యూన్‌హామ్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి నాకు తెలిసింది. ఈ ప్రమాదంపై మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. అలాగే, ఈ ఘటనపై వెంటనే స్పందించినందుకు యూఎస్ కోస్ట్ గార్డ్, ఎన్‌టీఎస్‌బీ, అలస్కా స్టేట్ ట్రూపర్స్, రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని ఆయన ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు. అలాస్కా అంతటా ప్రయాణించడానికి తాను 'సెక్యూరిటీ ఏవియేషన్' విమానాలను ఉపయోగించేవాడినని, ఆ సంస్థకు చెందిన ఎంతో మంది అనుభవజ్ఞులైన పైలట్లను తాను వ్యక్తిగతంగా కలిశానని ముర్కోవ్‌స్కీ పేర్కొన్నారు.

పెరూలో కూలిన పర్యాటక విమానం

ఇదిలా ఉండగా, కొద్దిరోజుల క్రితం పెరూలో ఓ పర్యాటక విమానం కుప్పకూలింది. ఆ దుర్ఘటనలో 11 మంది విదేశీ పర్యాటకులు, ఇద్దరు క్రూ మెంబర్లు కలిపి మొత్తం 13 మంది మృతిచెందారు. వారంతా ప్రపంచ ప్రసిద్ధ పురావస్తు ప్రాంతమైన 'నాజ్కా లైన్స్' వీక్షణకు వెళ్లిన సమయంలో ఆ ఘటన జరిగినట్లు పెరూ రవాణా మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అయితే, విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కంట్రోల్ టవర్ నుంచి సంకేతాలను కోల్పోయిందని, ఈ క్రమంలోనే ప్రమాదం జరిగిందని పేర్కొంది. నాజ్కా నగరానికి సమీపంలోని 'విస్టా అలెగ్రే', 'ప్యూబ్లో వియోహో' ప్రాంతాల మధ్య విమానానికి గాల్లోనే సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమానం ఒక్కసారిగా వేగంగా భూమి వైపు దూసుకొచ్చి పడిపోయినట్లు అధికారులు వెల్లడించారు. విమానం భూమిని ఢీకొట్టిన వెంటనే భారీ శబ్దంతో పాటు మంటలు చెలరేగాయని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే విమానం మంటలు చెలరేగడంతో అందులో ఉన్నవారు సజీవంగా బయటపడే అవకాశం లేకుండా పోయిందని చెప్పారు.

# పార్టీకి తలనొప్పిగా మారిన వారిని పదవుల నుంచి తప్పించాలి

**⏭ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్**



**టి మీడియా , ఆగస్టు 21, హైదరాబాద్ బ్యూరో :**
సీఎం రేవంత్? రెడ్డిపై కొండా సుస్మిత బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు సరికాదని, పలువురు కాంగ్రెస్? ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అన్నారు. ఆమె వ్యాఖ్యలను తామంతా తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మంత్రి కొండా సురేఖ తన కుమార్తె సుస్మిత మాట్లాడిన మాటలను ఖండించాలని డిమాండ్ చేశారు. ఏదైనా సమస్య ఉంటే సీఎల్పీ సమావేశం, పీసీసీ సమావేశంలో మాట్లాడాలని సూచించారు. సీఎంపై ఎవరు తప్పుడు ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్? చేశారు.

సొంత పార్టీలో ఉండే నేతలు, సీఎం నిర్ణయాన్ని తప్పుపట్టడం సరికాదని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎల్పీలో మంత్రి కొండా సురేఖ వివాదంపై నిర్వహించిన ప్రెస్‌మీట్?లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్?లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్? రెడ్డి, మనోహర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గంద్ర సత్యనారాయణ, మధుసూదన్? రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కూచుకుళ్ల రాకేశ్ రెడ్డి, బాలు నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, వంశీ కృష్ణ, వీర్లపల్లి శంకర్, వెడ్మ బొజ్జు, బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామేల్, కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాలకు బలం ఇచ్చినట్లే**

సీఎం రేవంత్ రెడ్డికి సొంత పార్టీ నేతలు అండగా ఉండాలని అంతేకాని, విమర్శించడం సరికాదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. చెట్టు కింద ఉండి చెట్టుకొమ్మనే నరుక్కొనే వైఖరి సరికాదన్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు బలం ఇచ్చినట్లు అవుతుందన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని మంత్రి కొండా సురేఖ చెప్పడం ఆమోద యోగ్యం కాదని, సుస్మిత వ్యాఖ్యలతో సంబంధం లేకుంటే కొండా సురేఖ ఖండించాలని డిమాండ్? చేశారు.

మంత్రి కుమార్తె వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం మూల్యం చెల్లిస్తుంటే, మీరు మాత్రం ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. వారి భాష ప్రతిసారీ పార్టీకి తలనొప్పిగా మారుతుందని, కొండా సురేఖ గతంలోనూ నోరుజారి పార్టీకి ఇబ్బంది తెచ్చారని గుర్తు చేశారు. ఇలా మాట్లాడే వారిపై ఏఐసీసీ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు. రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడ్డారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. సీఎంపై అనవసర ఆరోపణలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీకి తలనొప్పిగా మారిన వ్యక్తులను పదవుల నుంచి తప్పించాలని కోరారు. బజారుకు వచ్చి మాట్లాడటం కాంగ్రెస్ సంస్కృతి కాదని మండిపడ్డారు. సీఎంకు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

సుస్మిత వ్యాఖ్యలను గ్రామీణ స్థాయి కార్యకర్తలు కూడా అసహ్యించుకుంటున్నారని ధ్వజమెత్తారు. సీఎంను బలహీనపరచాలనే ప్రతిపక్షాల కుట్రను వీరు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వారిపై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి వాళ్లు ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజల్లో రేవంత్‌రెడ్డికి బలం ఉన్నంత వరకు ఎవరూ ఏం చేయలేరని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డిని విమర్శించిన వారికి షోకాజ్ నోటీసు ఇచ్చి సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లో కొండా సురేఖ భాగం, మరి ఆ నిర్ణయాలను ఆమె కుమార్తెనే విమర్శిస్తుంటే ఖండించరా? అని నేతలు ప్రశ్నించారు.

**విచ్చలవిడిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం**

ప్రతిపక్షాలకు అస్త్రాలు అందించేలా కొండా సుస్మిత వ్యాఖ్యలు సరికాదని వరంగల్? పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. విచ్చలవిడిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నాలుగు పార్టీలు తిరిగొచ్చినోళ్లు ఒరిజినల్ కాంగ్రెస్ అంటున్నారని ఎద్దేవా చేశారు. వారు ఏ పార్టీలో సక్రమంగా లేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్‌లోకి వెళ్లి మళ్లీ కాంగ్రెస్‌కు వచ్చారని గుర్తుచేశారు. సీఎంను తామే చేశాం అని తుపాకీ రాముడిలా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎంపీ ఎన్నికల్లో వరంగల్‌లో 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ వచ్చిందని, ఒక్క సురేఖ నియోజకవర్గంలోనే కాంగ్రెస్‌కు మెజార్టీ రాలేదని అన్నారు. తమ పార్టీలోనే కొందరు గుంటనక్కలు ఉండి వీళ్లను నడిపిస్తున్నారన్న ఆయన మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తప్పించాలని డిమాండ్ చేశారు.

అటవీశాఖ మంత్రిగా ఎన్ని సమీక్షలు చేశారు కొండా సుస్మిత మాటలు ఆమెవి కాదని అవి కొండా సురేఖ మాటలేనని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు విమర్శించారు. సుస్మిత ఇలాంటి మాటలు మాట్లాడటం ఇదే తొలిసారి కాదన్న ఆయన కాంగ్రెస్‌లోనే ఉంటూ పార్టీనే ఖతం చేయాలని చూడటం సరికాదని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డిల మాటలు కూడా సరికాదని చెప్పారు. అటవీశాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ తన శాఖపై ఎన్ని రివ్యూలు చేశారని ప్రశ్నించారు. పార్టీలో ఎవరు తప్పు చేసినా ఏఐసీసీ చర్యలు తీసుకోవాలని, బహిరంగంగా మాట్లాడే వారిపై చర్యలు తీసుకోకుంటే పార్టీ నష్టపోతుందని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి మాట్లాడిన మాటలూ సరికాదన్న ఆయన అనవసరంగా మాట్లాడే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హస్తం గుర్తుపై గెలిచి హస్తాన్ని నరుకుతాం అంటే చూస్తూ ఊరుకోమని తేల్చి చెప్పారు.

# అనాధ కుటుంబానికి అండగా గుర్రాల శ్రీధర్



**టీ మీడియా, ఆగస్టు 21, రామకృష్ణాపూర్;**
క్యాతనపల్లి మున్సిపాలిటీ అమరావాదికి చెందిన జీలకర్ర బాణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.తండ్రి కూడా లేకపోవడంతో చిన్న కుమార్తె అనాధగా మిగిలిన ప్రియభారతి ఒంటరిదైంది.తల్లి దశదిన కర్మకు కూడా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తుడు జీలకర సురేష్ ద్వారా తెలుసుకున్న అంజనిపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ వెంటనే స్పందించి పదివేల రూపాయలను ఇచ్చారు.గురువారం గ్రామస్తుల చేతుల మీదుగా పదివేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపదలో ఆదుకున్న శ్రీధర్, సురేష్‌లకు బాధితురాలు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జీలకర మహేష్, మనోహర్, రాము, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బత్తిని సత్యన్న తుదిశ్వాస



**⏭ న్యూ డెమోక్రసీకి తీరని లోటు:**

**టీ మీడియా ,ఆగస్టు 21, ఆళ్లపల్లి :**
ఆళ్లపల్లి మండలానికి చెందిన సీపీఐ (ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కమిటీ సభ్యులు బత్తిని సత్యన్న తీవ్ర విషాదాన్ని నింపుతూ కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్ తీవ్రమైన వ్యాధితో పోరాడుతున్న ఆయన, చికిత్స పొందుతూ ఆగస్టు 20 రాత్రి 11:30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్త తెలియగానే ఆళ్లపల్లి మండలంలో తీవ్ర శోకసంద్రం అలముకుంది.భౌతికకాయానికి అశ్రు నయనాల మధ్య నివాళులు.శుక్రవారం సత్యన్న భౌతికకాయాన్ని ప్రజలు, నాయకుల సందర్శనార్థం ఉంచగా.. సీపీఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య తదితరులు హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సత్యన్న చేసిన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితం**

ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బట్టు ప్రసాద్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలతో తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం పనిచేశారని కొనియాడారు.సత్యన్న తన జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారానికే పరితపించారని, పేద ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేసుకున్నారు.ఆయన మరణం పార్టీకి మాత్రమే కాకుండా ఆళ్లపల్లి ప్రాంత ప్రజా ఉద్యమానికి, కమ్యూనిస్టు రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, కాచనపల్లి సర్పంచ్ జరుపుల కిషన్, ప్రజాసంఘాల నాయకులు గౌని నాగేశ్వరరావు, జె. సీతారామయ్య, కొక్కు సారంగపాణి, డి. ప్రసాద్, పూనేం రంగయ్య, ఎమ్.డి. రాసుద్దిన్, మెస్సు గోపాల్, కొమరం సత్యనారాయణ, అటికం శేఖర్, హర్ష, పొడుగు నరసింహారావు, ఎట్టి నరసింహారావు, యాసారపు వెంకన్న, పర్షిక రవి, గొగ్గెల గాదే రాజు, గొగ్గెల బొజ్జన్న, పూనెం లక్ష్మణ్, పూనెం మంగ, రాంబాబు, బుచ్చన్న, యనగంటి లాజర్, బొమ్మెర్ల వీరన్నతో పాటు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సత్యన్నకు నివాళు లర్పించారు.

# అద్దెకు తెచ్చిన విద్యార్థులు, మద్యం సీసాల కలకలం!

**⏭ మహారాష్ట్ర పాఠశాలలో అభిజీత్ దీప్కే తనిఖీ**





**టి మీడియా , ఆగస్టు 21, ఢిల్లీ బ్యూరో:**
నీట్ పేపర్ లీక్ వివాదంపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను సాధించిన తర్వాత, బొద్దింక జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఇప్పుడు కొత్త లక్ష్యంతో ఉన్నారు. ఆయన తదుపరి లక్ష్యం మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి. దీప్కే, తన 'స్కూల్ ఠీక్ కరో' (పాఠశాలలను బాగు చేయండి) ప్రచారంలో భాగంగా, గురువారం లాతూర్ జిల్లాలోని ఔసా ప్రాంతంలో ఉన్న ఒక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి కొన్ని దిగ్భ్రాంతికరమైన ఆరోపణలు చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించినప్పుడు, ఇతర పాఠశాలల విద్యార్థులను తరగతి గదులలో కూర్చోబెట్టడానికి తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు కూడా కనిపించాయని ఆయన పేర్కొన్నారు. తరగతి గదిలో కూర్చోబెట్టిన విద్యార్థుల పేర్లు పాఠశాల రికార్డులలో కూడా నమోదు కాలేదని ఆయన ఆరోపించారు. ముంబైకి 500 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న ఔసాలోని ఆ పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేదని, తాను రావడానికి కొద్దిసేపటి ముందే మరుగుదొడ్లను శుభ్రం చేశారని ఆయన విలేకరులతో అన్నారు.

**ఆ విద్యార్థులు పాఠశాలకు చెందినవారు కాదు: దీప్కే**

తన ఎక్స్ హ్యాండిల్‌లో షేర్ చేసిన 'తనిఖీ' వీడియోలో, తన పర్యటన వార్త బయటకు వచ్చిన తర్వాతే మధ్యాహ్న భోజనం కోసం ప్లేట్లను కూడా తాజాగా తీసుకువచ్చారని దీప్కే పేర్కొన్నారు. ఆ వీడియోలో, దీప్కే విద్యార్థులతో మాట్లాడుతుండగా, వారు పాఠశాలకు చెందినవారు కాదని అతనికి చెప్పడం కనిపిస్తుంది. అతను ఆశ్చర్యంతో తల పట్టుకుని ఒక ఉపాధ్యాయుడితో వాదిస్తూ కనిపిస్తాడు. పాఠశాలలో త్రాగునీటి మరియు టాయిలెట్ సౌకర్యాలు లేవని కూడా అతను ఆరోపించాడు. ఆ ప్రాంగణాన్ని కేవలం ఒక రోజు ముందే శుభ్రం చేశారని, పర్యటన సమయంలో తీసిన ఫోటోలు పాఠశాల ఆవరణలో అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని సూచిస్తున్నాయని, అక్కడ మద్యం సీసాలు కూడా దొరికాయని అతను పేర్కొన్నాడు. అయితే, పాఠశాల అధికారులు దీప్కే వాదనలను తోసిపుచ్చారు.

**"జంతువుల కంటే హీనమైన" పరిస్థితుల్లో విద్యార్థులు**

పాఠశాల ప్రిన్సిపాల్ బాలాజీ గవాలి, ఒకే భవనంలో రెండు వేర్వేరు పాఠశాలలు -- ఒకటి మరాఠీ మాధ్యమం, మరొకటి ఉర్దూ మాధ్యమం -- పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. బయటి విద్యార్థులను తీసుకువచ్చారన్న వాదనను ఆయన ఖండించారు. అక్కడ ఉన్న పిల్లలు నిజంగా పాఠశాల విద్యార్థులేనని గవాలి నొక్కి చెప్పారు. కేవలం ప్రదర్శన కోసమే కొత్త పళ్ళాలు తెచ్చారన్న ఆరోపణను కూడా ఆయన ఖండించారు. పిల్లలు పాఠశాలకు అందించిన పాత పళ్ళాలలోనే తింటున్నారని పేర్కొన్నారు. ఈ ఏర్పాట్లు, ప్రదర్శన ప్రత్యేకంగా తన పర్యటన కోసమే చేశారన్న తప్పుడు అభిప్రాయంలో దీప్కే ఉన్నారని, కానీ అది వాస్తవం కాదని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థులు "జంతువుల కంటే హీనమైన" పరిస్థితుల్లో జీవిస్తున్నారని దీప్కే వ్యాఖ్యానిస్తూ, "విద్యార్థుల కంటే మంత్రి కుక్కకే మెరుగైన సౌకర్యాలు లభిస్తున్నాయి! పదేళ్లలో కారుతున్న పైకప్పులను బాగుచేయడంగానీ, బెంచీల కొరతను తీర్చడంగానీ ప్రభుత్వం చేయలేకపోతే, అసలు వాళ్ళు సాధించింది ఏం?" అని అన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలు కలిగి ఉండాలి

**⏭ మాజీ ఎమ్మెల్యే కందాల వేడుకోలు**



**టీ మీడియా ,ఆగస్టు 21 ,కూసుమంచి:**
యావత్తు ప్రజలందరూ సుఖ సంతోషాలు కలిగి ఉండాలని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆకాంక్షించారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలం అగ్రహారం గ్రామంలో ( ఎస్సీ కాలనీ ) శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవము శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. మేళ్ల వాయిద్యాలు, డీజే పాటలు, యువత కేరింతల డ్యాన్సులతో 3 రోజుల పాటు జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో చివరి రోజు శు క్రవారం కందాల పాల్గొన్నారు. ఈ మహోత్సవానికి హాజరైన ఆయనకి భక్తులు, ప్రజలు, ప్రత్యేకించి మహిళలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కందాల శ్రీ ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, అర్చనలు చేశారు. అగ్రహారం గ్రామ ప్రజలు పిల్లా పాపలతో సస్యశ్యామలంగా, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని, అలాగే ప్రజలందరూ సుఖ సంతోషాలు కలిగి ఉండాలని కందాల ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ని మొక్కుకున్నారు. శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ అర్చకులు కందాలకి ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు, మహిళలతో ఆనందోత్సవ మధ్య కందాల సరదాగా గడిపారు. ప్రజల యోగ క్షేమాల గురించి ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య అయినా, ఏ సమయములోనైనా, ఆదుకునేందుకు, తాను ఎల్లప్పుడూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కందాల ఉపేందర్ రెడ్డి ప్రజలకి భరోసా ఇచ్చారు. అగ్రహారం గ్రామంలో జరిగిన శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కి హాజరైనందుకు భక్తులు ప్రజలు హర్షం వ్యక్తం చేసి, కందాల ఉపేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం గ్రామ సర్పంచ్ మల్లెల స్వాతి ఉపేందర్, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యురాలు, కిన్నెర స్వాతి వెంకటేష్, స్థల దాత నల్లజాల మల్సూరు, గ్రామ పెద్దలు మల్లెల ఉపేందర్, భారత రాష్ట్ర సమితి కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, జిల్లా నాయకులు మళ్లీదు వెంకటేశ్వరరావు, జర్పుల బాలాజీ నాయక్, కాసాని సైదులు, వడిత్య బాలకృష్ణ, మాజీ సర్పంచ్ అంజి, శ్రీ ముత్యాలమ్మ తల్లి భక్తులు బుర్ర క్రాంతి కుమార్, ( క్రాంతి ), సతీమణి బుర్ర ప్రత్యూష క్రాంతి కుమార్ , కిన్నెర వెంకటేష్, గ్రామ పెద్దలు బుర్ర సాయిలు, బుర్ర సూరయ్య, బుర్ర బాబు, రామ్మూర్తి, వెంకన్న, తిరపయ్య, కడారి వీరస్వామి, వెంకన్న, బుర్ర అశోక్ ( పి సి ) , కడారి పవన్ ( పి సి ), పచ్చిగళ్ళ బిక్షం, బుర్ర కోటయ్య, ఉపేందర్ , శ్రీను, వీరబాబు, అశోక్, బుర్ర వీరభద్రమ్మ, త్రివేణి, కడారి పద్మ, రమణ, మంగమ్మ, ప్రమీల,యువత, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వేధింపులంటూ సెల్ఫీ వీడియో

### ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం

**టి మీడియా , ఆగస్టు 21, నిజామాబాద్ :**

ఓ వ్యక్తి పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ సెల్ఫీ వీడియో విడుదల చేయడం కలకలం రేపుతోంది. శివాజీనగర్‌కు చెందిన నర్సింగ్ రెడ్డి.. ఇద్దరు ఎస్ఐలపై తీవ్ర ఆరోపణలు చేస్తూ సెల్ఫీ వీడియోలో తన ఆవేదన వ్యక్తం చేశాడు. అనంతరం ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అతడిని గమనించి, నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నర్సింగ్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.తన ఆత్మహత్యాయత్నానికి 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో గతంలో పనిచేసిన మాజీ ఎస్ఐ ముజాయిద్, ప్రస్తుతం విధుల్లో ఉన్న ఎస్ఐ యాదగిరి కారణమంటూ నర్సింగ్ వీడియోలో ఆరోపించారు. ప్రతి చిన్న విషయానికి, ప్రతి కేసులో తనను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు నర్సింగ్ పేర్కొన్నాడు.





ఇదిలా ఉంటే, కుటుంబ వివాదానికి సంబంధించి తన తమ్ముడు యాదిరెడ్డి ఇబ్బంది పెడుతున్నాడంటూ నర్సింగ్ గతంలో పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. అయితే తన ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకోకుండా, తనపైనే కేసు నమోదు చేశారని నర్సింగ్ ఆరోపిస్తున్నాడు. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురైన తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నానని సెల్ఫీ వీడియోలో పేర్కొన్నాడు.నర్సింగ్ రెడ్డి సెల్ఫీ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై పోలీసులు స్పందించాల్సి ఉంది. నర్సింగ్ చేసిన ఆరోపణలు నిజమా? కుటుంబ వివాదంలో అసలు ఏం జరిగింది? అతడిపై కేసు ఎందుకు నమోదైంది? అనే అంశాలపై విచారణ జరగాల్సి ఉంది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సింగ్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# బీఆర్ఎస్ నేత మర్రి జనార్దన్ రెడ్డిపై కేసు




**టి మీడియా , ఆగస్టు 21,నాగర్‌కర్నూల్:**

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్రి జనార్దన్ రెడ్డిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా రాస్తారోకో నిర్వహించి, ఆర్డీఓ కార్యాలయంలోకి ప్రవేశించి పోలీసు విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలపై ఈ చర్యలు తీసుకున్నారు.కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. సుమారు గంటపాటు రహదారిని దిగ్బంధించి ధర్నా నిర్వహించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం వారు అనుమతి లేకుండా ఆర్డీఓ కార్యాలయంలోకి ప్రవేశించి నిరసన తెలిపినట్లు అధికారులు వెల్లడించారు.ధర్నా సమయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పాత్లావత్ దేవేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డితో పాటు మరో 38 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఆన్‌లోనే ప్రైవేట్ స్కూళ్లపై ఫిర్యాదు చేయొచ్చు







### తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

**టి మీడియా , ఆగస్టు 21, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలో ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన ఫిర్యాదులను ఇకపై ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లేందుకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కొత్త ప్రైవేట్ స్కూల్ కంప్లైంట్ మానిటరింగ్ సిస్టమ్‌ను ప్రారంభించింది. గతంలో ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమస్యలపై ఫిర్యాదు చేయాలంటే సంబంధిత కార్యాలయాలను ఆశ్రయించాల్సి వచ్చేది. కానీ ఈ కొత్త ఆన్‌లైన్ విధానంతో ఇంటి నుంచే నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేక సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థను వినియోగించేందుకు వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌తో లాగిన్ కావాలి. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా సిస్టమ్‌లోకి ప్రవేశించవచ్చు. అనంతరం ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన ఫిర్యాదు లేదా సమస్య వివరాలను నమోదు చేయవచ్చు. పాఠశాలల్లో ఎదురయ్యే వివిధ సమస్యలు, నిబంధనల ఉల్లంఘనలు, ఇతర ఫిర్యాదులను ఈ వేదిక ద్వారా విద్యాశాఖకు తెలియజేయవచ్చు.కొత్త వ్యవస్థలో కేవలం ఫిర్యాదు నమోదు చేయడమే కాకుండా.. దాని పురోగతిని తెలుసుకునే అవకాశం కూడా కల్పించారు. ఫిర్యాదు చేసిన తర్వాత వచ్చే గ్రీవెన్స్ ఐడీ లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి ఫిర్యాదు ప్రస్తుత స్థితిని తెలుసుకోవచ్చు. దీంతో ఫిర్యాదు ఏ దశలో ఉంది? దానిపై అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకున్నారు? అనే వివరాలను ఆన్‌లైన్‌లోనే పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుంది.ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమస్యలను కొత్త ఆన్‌లైన్ సదుపాయం ద్వారా విద్యాశాఖ దృష్టికి తీసుకురావచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఈ. నవీన్ నికోలస్ తెలిపారు. ఫిర్యాదులు చేసేటప్పుడు సరైన, వాస్తవ సమాచారాన్ని అందించాలని ఆయన సూచించారు. ప్రజలు ఆధారరహిత లేదా తప్పుడు ఫిర్యాదులకు బదులుగా నిజమైన సమస్యలను స్పష్టమైన వివరాలతో నమోదు చేయాలని కోరారు.ఫిర్యాదుల కోసం తెలంగాణ పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లోని ప్రైవేట్ స్కూల్ కంప్లైంట్ మానిటరింగ్ సిస్టమ్‌ను వినియోగించుకోవచ్చు.

# దుర్గగుడికి మహర్దశ



### దశాబ్దం తర్వాత అన్నప్రసాద, పోటు భవనాలు ప్రారంభం

**టి మీడియా , ఆగస్టు 21, విజయవాడ:**

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం కొత్తగా నిర్మించిన అన్నప్రసాద, లడ్డూ పోటు భవనాలను అట్టహాసంగా ప్రారంభమైంది. దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న ఈ అధునాతన భవనాలను మొత్తం రూ.52.50 కోట్ల వ్యయంతో నిర్మించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు, ఆలయ పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఇతర పాలకవర్గ సభ్యులు, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ తదితరులు శాస్త్రోక్తంగా పూజలు చేసి భక్తులకు అంకితం చేశారు. రూ.26 కోట్లతో 58వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో శ్రీ కనకదుర్గ అన్నప్రసాద సదనం, రూ.26.50 కోట్లతో 38వేల చదరపు అడుగుల్లో శ్రీ దుర్గా భవాని మహాప్రసాద భవనం నిర్మించారు.

**ఆలయ అభివృద్ధే లక్ష్యం**

ఆలయ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. భవిష్యత్తులో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని అత్యున్నత పరిశుభ్రతా ప్రమాణాలతో ఈ రెండు భవనాల్లో త్వరలోనే యాంత్రీకృత వంటశాలలను అందుబాటులోకి తెస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కుమ్మరిపాలెం నుంచి 700 మీటర్ల మేర రెండో ఘాట్ రోడ్డు నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. కుమ్మరిపాలెంలోని 3 ఎకరాల టీటీడీ స్థలంలో 15 వేల మంది భక్తులకు ఉపయోగపడేలా మల్టీ లెవల్ పార్కింగ్, వసతి గదులతో కూడిన ఏడంతస్తుల భవనం నిర్మించనున్నట్లు మంత్రి ఆనం తెలిపారు.

**గంటకు 60 వేల లడ్డూలు**

దుర్గాఘాట్ సమీపంలో నూతన కేశఖండనశాల, ఘాట్ రోడ్డు మొదటి మలుపు వద్ద 25 అడుగుల ఎత్తైన ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ఆనం వివరించారు. కొత్త ప్రసాదం పోటు ద్వారా గంటకు 60 వేల లడ్డూలు తయారవుతాయని, అలాగే అన్నదాన సత్రంలో ఒకేసారి పది వేల మంది వరకు ఒక విడతలో 800 మంది నుంచి వెయ్యి మంది భోజనం చేసేలా అధునాతన సౌకర్యాలు కల్పించినట్లు ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. కొత్త రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో అమ్మవారి ఆలయం ప్రత్యేక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు.

**శరవేగంగా నిర్మాణాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతోనే ఈ నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యాయని ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. గత నాలుగు నెలలుగా రాష్ట్రంలోని దేవాలయాల్లో దుర్గమ్మ గుడి ప్రథమ స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఇప్పటి నుంచే పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. నూతన భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి ఆనం, ఎంపీ కేశినేని చిన్ని, పాలకమండలి సభ్యులు భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం ప్రసాద కౌంటర్‌లో మంత్రి స్వయంగా నగదు చెల్లించి అమ్మవారి లడ్డూను కొనుగోలు చేశారు.

# త్రాగునీటి అవసరాలకు గోదావరి జలాలు



### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టి మీడియా , ఖమ్మం:**

గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.పల్లిపాడు--ఏన్కూర్ మార్గంలో నిమ్మవాగు ద్వారా వైరా చెరువుకు ప్రవహిస్తున్న నీటిని, ఏన్కూర్ వద్ద సీతారామ కాలువ 18ఎల్ లింక్ (రాజీవ్ సాగర్) ద్వారా నాగార్జున సాగర్ కాలువకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ఏన్కూరు ఎన్ఎస్పీ 52వ కిలోమీటర్ వద్ద ఉన్న రెగ్యులేటర్‌ను కలెక్టర్ పరిశీలించి, అక్కడ నీటి మట్టం, ప్రవాహం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి లభ్యతకు అనుగుణంగా కాలువల ద్వారా వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతున్న తీరును పరిశీలించారు.కల్లూరు మండలం పాయపూర్ వద్ద మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా పుణ్యపురం మేజర్ కాలువ ద్వారా చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. కల్లూరు-- బత్తులపల్లి మార్గంలో ఎన్ఎస్పీ 21 వ ప్రధాన కెనాల్ ద్వారా కల్లూరు పెద్ద చెరువు కు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.కప్పలబంధం వద్ద ఎన్ఎస్పీపై మధిర బ్రాంచ్ కెనాల్ చీలే 72వ కిలోమీటర్ ప్రాంతాన్ని తనిఖీ చేసి నీటి ప్రవాహ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మధిర బ్రాంచ్ కెనాల్ నుంచి చీలే అవుట్ ద్వారా మేజర్ కాలువకు చేరుతున్న నీటిని వెన్నవల్లి, నేలపాడు, తెలగవరం గ్రామాల వద్ద పరిశీలించారు.మధిర బ్రాంచ్ కెనాల్ 24వ కిలోమీటర్ వద్ద ఆంధ్రప్రదేశ్-- తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న రెగ్యులేటర్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు. రెగ్యులేటర్ ద్వారా జరుగుతున్న నీటి ప్రవాహం, దిగువ ప్రాంతాలకు అందుతున్న నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వేంసూరు మండలంలోని లంకాసాగర్ చెరువుతో పాటు వివిధ చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా చెరువులకు నీరు చేరుతున్న విధానం, నీటి లభ్యత తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.కృష్ణా బేసిన్ పరిధిలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో త్రాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట ముందస్తు ప్రణాళికతో నీటి సరఫరా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇరిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఎస్ఈ శ్రీకాంత్, వైరా ఈఈ బాబురావు, సత్తుపల్లి ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్‌డీసీ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో సవతుల పోరు నడుస్తోంది



### కె. నారాయణ

**టి మీడియా , ఆగస్టు 21, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. ఇటీవల కాలంగా తెలంగాణ కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటుందన్నారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పూ చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుంది. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టిపెట్టాలని పరోక్షంగా సూచించారు.

22ఏ భూముల నిబంధనను కొందరు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామి కాదు, ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని పేర్కొన్నారు. తమ సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తిపెరుగుతుందన్నారు.

# వివేకా హత్య కేసులో రంగంలోకి ఈడీ

**● ఎంపీ అవినాశ్ రెడ్డి నివాసాల్లో తనిఖీలు**

**టి మీడియా , ఆగస్టు 21, అమరావతి బ్యూరో :**
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. మనీలాండరింగ్, నగదు లావాదేవీల కోణంలో శుక్రవారం ఉదయం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని మొత్తం ఆరు ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో ముమ్మర సోదాలు నిర్వహించారు. వైఎస్సార్సీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్? రెడ్డి ఇళ్లతో పాటు కేసులోని ఇతర నిందితుల నివాసాల్లో ఈ తనిఖీలు చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. పులివెందులలో వైఎస్సార్సీపీ ఎంపీ అవినాశ్? రెడ్డి ఇంట్లో తనిఖీలు చేపట్టగా కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని రెండు బ్యాగుల్లో తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.




మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్య ఉదంతంలో ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం ఉదయం నుంచే దూకుడు పెంచింది. కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దాఖలు చేసిన చార్జ్‌షీట్లు, సేకరించిన సాక్ష్యాల ఆధారంగా ఈడీ అధికారులు మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఈ సోదాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌తో పాటు కడప జిల్లాలోని పులివెందుల, తొండూరు పరిసర ప్రాంతాల్లోని ఆరు కీలక స్థావరాలపై ఈడీ జోనల్ బృందాలు దాడులు జరిపాయి.

**రూ. 4 కోట్ల నగదు మూలాలపై ఆరా**

సీబీఐ దర్యాప్తు సమయంలో వివేకా హత్య కోసం నిందితులకు రూ. 4 కోట్ల సుపారీ మాట్లాడినట్లు, అందులో కొంత నగదు చేతులు మారినట్లు నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో ఆ భారీ మొత్తం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరి ఖాతాల నుంచి జమ అయ్యాయి? అనే కోణంలో ఈడీ లోతుగా విచారణ జరుపుతోంది. దీనిపై సమగ్ర సమాచారం తెలుసుకున్న తర్వాతే ఈడీ సోదాలు చేసిందని తెలుస్తుంది.

**కోకాపేటలో సోదాలు పులివెందులలో ఉత్కంఠ**

అదేవిధంగా హైదరాబాద్‌లోని రెండు ప్రాంతాల్లో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. కోకాపేటలోని ఓపెన్ స్పైస్‌లో కడప ఎంపీ వైఎస్ అవినాశ్? రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు ఉదయం నుంచే సోదాలు జరుపుతున్నారు. డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ లావాదేవీల పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరోవైపు కడప జిల్లా పులివెందులలోని అవినాశ్? రెడ్డి నివాసానికి అధికారులు వెళ్లేసరికి ఇల్లు తాళం వేసి ఉంది. దీంతో కాసేపు ఉత్కంఠ నెలకొంది. రంగంలోకి దిగిన అధికారులు అవినాశ్? రెడ్డి చిన్నాన్న మనోహర్‌రెడ్డిని అక్కడికి పిలిపించి, తాళాలు తెరిపించి లోపలికి వెళ్లారు. ప్రస్తుతం అక్కడ తనిఖీలు కొనసాగాయి. వివిధ ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించారని అవినాశ్? చిన్నాన్న మనోహర్ రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు అవినాశ్? రెడ్డి ఇంట్లో కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని రెండు బ్యాగుల్లో తీసుకెళ్లినట్లు సమాచారం.

**నిందితుల ఇళ్లలోనూ తనిఖీలు**

మరోవైపు వివేకా హత్య కేసు నిందితులైన సునీల్ యాదవ్, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ఇంటిపైనా ఈడీ అధికారులు పంజా విసిరారు. తొండూరు మండలం ౧.తుమ్మలపల్లిలోని ఎర్ర గంగిరెడ్డి నివాసంలోనూ తనిఖీలు చేపట్టారు. వివేకా హత్య కేసు నిందితుల్లో ఒకరైన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డిని ఈడీ అధికారులు కడప నుంచి పిలిపించి విచారణ జరిపారు. అప్పట్లో వైద్యశిబిరం ఏర్పాటు పేరిట కడప జైలుకు వెళ్లిన డాక్టర్ చైతన్యరెడ్డి రిమాండ్ ఖైదీగా ఉన్న అప్రూవర్ దస్తగిరిని బెదిరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపైనే చైతన్యరెడ్డిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

**కోకాపేట ఇంట్లో కొనసాగుతున్న సోదాలు**

హైదరాబాద్ లోని రెండు ప్రాంతాల్లో ఈడీ సోదాలు ఉదయం నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. కోకాపేటలోని ఓపెన్ స్పైస్ లో వైఎస్సార్సీపీ ఎంపీ అవినాశ్? రెడ్డి నివాసంలో ఈడీ జోనల్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. పులివెందుల నుంచి హైదరాబాద్ వరకు ఏకకాలంలో ఈడీ సోదాలు జరపడం రాజకీయంగానూ తీవ్ర ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు

**● ఆర్థికంగా ప్రమాద ఘంటికలు హైకోర్టు**

**టి మీడియా , ఆగస్టు 21 , హైదరాబాద్ బ్యూరో :**
ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆర్థికంగా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పింఛన్లు, ఇతర బెనిఫిట్లు ఇవ్వడం లేదంటూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు కోర్టులను ఆశ్రయిస్తున్నారని న్యాయస్థానం పేర్కొంది. ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేనప్పటికీ పన్నుల చెల్లింపు వల్ల వచ్చే ఆదాయాన్ని ఉచితాలకు ఉపయోగించడం సరికాదని ధర్మాసనం ప్రభుత్వానికి స్పష్టం చేసింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్?పై హైకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది.

బాల్య వివాహాలను నిర్మూలించడానికే భూసేకరణలో భాగంగా భూమి కోల్పోయిన బాధితులకు అందించే పరిహారానికి సంబంధించిన వివరాలను దాఖలు చేయాలంటూ హైకోర్టు బుధవారం జరిపిన విచారణ సందర్భంగా అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్?ఖాన్?ను ఆదేశించింది. వివరాలు సమర్పించడానికి సమయం కావాలని గురువారం నాటి విచారణ సందర్భంగా ఏఏజీ ధర్మాసనాన్ని కోరారు. బాల్య వివాహాలను నిర్మూలించడానికే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని, బడ్జెట్?లో ఈ పథకాలకు ప్రత్యేకంగా కేటాయింపులు ఉన్నాయని ఏజీ వాదించారు.

సమగ్ర కౌంటర్ దాఖలు చేయండి

ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్?లో సమగ్ర వివరాలు లేవంటూ హైకోర్టు తప్పు పట్టింది.




ఆర్టికల్ 162ను అఫిడవిట్?లో ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. సంబంధం లేని ఆర్టికల్?ను ప్రస్తావిస్తూ అఫిడవిట్?ను దాఖలు చేయడం తప్పు కాదా? అని ప్రశ్నించింది. పొరపాటున అలా జరిగిందని ఏఏజీ ఒప్పుకోవడంతో దాన్ని సరిదిద్ది సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని అప్పుడే తదుపరి వాదనలు వింటామని న్యాయస్థానం స్పష్టం చేసింది.

**నిధుల కొరత ప్రస్తావన**

అప్పులు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందా అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చెల్లింపులకు నిధుల కొరత ఉందని కోర్టుకు హాజరైన అధికారులు పేర్కొన్న విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను లాభదాయకంగా మార్చి, ఆ లాభాలను సంక్షేమ పథకాలకు వినియోగించవచ్చని కోర్టు సూచించింది. తాము ఏ రాజకీయ పార్టీని లేదా విధానాన్ని విమర్శించడం లేదని, కేవలం 2014 నుంచి కల్యాణలక్ష్మి పథకంపై జరిగిన వ్యయం వివరాలను మాత్రమే కోరుతున్నామని హైకోర్టు స్పష్టం చేసింది. స్టే ఉత్తర్వును ఎత్తివేయాలని అదనపు అడ్వకేట్ జనరల్ కోరగా, పూర్తి వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ హైకోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

పిటిషన్ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి జారీ చేసిన 8 ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్? గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ ఈ అంశంపై విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరపున వాదిస్తూ అదనపు అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్?ఖాన్ ఈ పిటిషన్ విచారణార్హం కాదని వాదించారు. ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే పిటిషన్ల ద్వారా సవాలు చేయొచ్చని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో కూడా కల్యాణ లక్ష్మి వంటి పథకాలు అమలులో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.ద

బడ్జెట్?ను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి ఏఏజీ వాదనల సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి ఈ పథకాల అమలుకు ఉన్న చట్టపరమైన ప్రాతిపదికపై వివరణ కోరారు. కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్థిక శాఖ ఆమోదాలు సరిపోతాయా అని ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని, శాసనసభ ఈ కేటాయింపులను ఆమోదిస్తుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏఏజీ నొక్కి చెప్పారు. పిటిషనర్ తరపున వాదనలు వినిపిస్తూ చట్టపరమైన అనుమతి లేకుండా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను వినియోగించకూడదని వాదించారు. తన వాదనలను కొనసాగిస్తూ, ఇప్పటికే కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశామని పిటిషనర్ లేవనెత్తిన నిర్దిష్ట అంశాలను ప్రస్తావిస్తూ సమగ్రమైన కౌంటర్ అఫిడవిట్‌ను సమర్పిస్తామని ఏఏజీ హామీ ఇచ్చారు.

# బైక్‌పై వెళ్తున్న యువకులపై గేదెల దాడి

**● కొమ్ముల్లో ఇరుక్కుని ఒకరి మృతి**

**టి మీడియా , ఆగస్టు 21 , మెదక్ :**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం అంతారం గేటు వద్ద తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. ఊహించని రీతిలో జరిగిన అవాంఛనీయ ఘటన ఒక యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది. ఈ ప్రమాదంలో మరొకరి పరిస్థితి విషమంగా మారింది. బైక్?పై వెళ్తున్న యువకుడిని ఓ గేదె కొమ్ములతో పొడిచి చంపేసింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులపై ఒక్కసారిగా గేదెలు దాడి చేయడంతో ఒకరు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. మృతి చెందిన యువకుడి(18)ని దుర్గా ప్రసాద్?గా పోలీసులు గుర్తించారు.




స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ నుంచి తన స్వగ్రామమైన కొల్చారం మండలం కిష్టాపూర్?కు ద్విచక్ర వాహనంపై దుర్గా ప్రసాద్?తో పాటు అతడి స్నేహితుడు వెళుతున్నారు. ఈ క్రమంలోనే కౌడిపల్లి మండలం అంతారం గేటు దాటుతుండగా గేదెలు కనిపించాయి. ఈ క్రమంలో అప్రమత్తమయ్యే లోపే గేదెలు బైక్‌పై వెళ్తున్న వీరిద్దరిపై తీవ్రస్థాయిలో దాడికి దిగాయి. ఈ దాడి ఎంత ఘోరంగా జరిగిందంటే ఒక గేదె తన పదునైన కొమ్ములతో దుర్గాప్రసాద్‌ను బలంగా పొడిచింది. ఆ దాడి తీవ్రతకు యువకుడు గేదె కొమ్ముల్లోనే ఇరుక్కుపోయాడు. దుర్గా ప్రసాద్ తలలోకి గేదె కొమ్ము చొచ్చుకుపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావం అయ్యింది. కొద్ది క్షణాలకే దుర్గా ప్రసాద్ ప్రాణాలు విడిచాడు.

పశువుల సంచారం పట్ల అప్రమత్తత

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు గేదె కొమ్ముల్లో ఇరుక్కుపోయిన దుర్గా ప్రసాద్ మృతదేహాన్ని బయటకు తీసేందుకు గంట పాటు విశ్వప్రయత్నం చేశారు. దుర్గా ప్రసాద్ స్నేహితుడికీ ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్?లో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న దుర్గాప్రసాద్ మరణించడంతో అతడి కుటుంబంలో తీవ్ర శోకాన్ని నింపింది. స్వగ్రామమైన కిష్టాపూర్?లో విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామీణ రహదారులపై పశువుల సంచారం పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# 3.77 లక్షల మందికి గృహజ్యోతి లబ్ధి

**● నాణ్యమైన విద్యుత్, మెరుగైన సేవలే లక్ష్యం**
**● డిజిటల్ సేవలతో సమస్యలకు వేగవంతమైన పరిష్కారం**
**● జిల్లా ఎన్ పీ డీసీ ఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి**

**టి మీడియా, ఆగస్టు 21, ఖమ్మం బ్యూరో:**
ఖమ్మం జిల్లాలోని గృహ విద్యుత్ వినియోగదారుల్లో 66.22 శాతం మంది గృహజ్యోతి (జీరో బిల్లు) పథకం లబ్ధిదారులుగా ఉన్నారని ఖమ్మం జిల్లా ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శ్రీనివాస చారి తెలిపారు. టి మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో వైరా నియోజకవర్గంలో అత్యధికంగా గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని వెల్లడించారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. డిజిటల్ సేవల విస్తరణతో విద్యుత్ సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించే అవకాశం ఏర్పడిందన్నారు.

ప్రశ్న: జిల్లాలో గృహజ్యోతి లబ్ధిదారుల వివరాలు ఏమిటి?

శ్రీనివాస చారి: ఖమ్మం జిల్లాలో మొత్తం 4,49,373 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 3,77,161 మంది గృహజ్యోతి పథకం లబ్ధిదారులుగా ఉన్నారు. అంటే మొత్తం గృహ కనెక్షన్లలో 66.22 శాతం మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. మరో 72,212 గృహ కనెక్షన్లు గృహజ్యోతి పథకం పరిధిలో లేవు.

వైరాలో అత్యధిక లబ్ధిదారులు

ప్రశ్న: నియోజకవర్గాల వారీగా గృహజ్యోతి లబ్ధిదారుల పరిస్థితి ఎలా ఉంది?

శ్రీనివాస చారి: 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగం ఉన్న గృహ కనెక్షన్లలో నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి:

ఖమ్మం: 97,775 కనెక్షన్లలో 43,047 మంది లబ్ధిదారులు

పాలేరు: 68,803 కనెక్షన్లలో 49,384 మంది లబ్ధిదారులు

మధిర: 71,851 కనెక్షన్లలో 53,881 మంది లబ్ధిదారులు

వైరా: 60,722 కనెక్షన్లలో 47,063 మంది లబ్ధిదారులు




సత్తుపల్లి: 78,010 కనెక్షన్లలో 56,371 మంది లబ్ధిదారులు

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతకు ప్రాధాన్యం

ప్రశ్న: ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా చర్యలు సరిగా లేవనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై మీ స్పందన ఏమిటి?

శ్రీనివాస చారి: విద్యుత్ భద్రతకు ఎన్‌పీడీసీఎల్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొన్ని ప్రాంతాల్లో సమస్యలు ఉన్న మాట వాస్తవమే. అవి మా దృష్టికి వచ్చిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.సోషల్ మీడియా, డిజిటల్ సేవల వినియోగం పెరగడంతో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమాచారాన్ని వేగంగా తెలుసుకుని ప్రమాద నివారణ చర్యలు చేపట్టే అవకాశం ఏర్పడింది. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా నిర్దేశిత నిబంధనల ప్రకారం అద్దె చెల్లించి చుట్టుపక్కల ప్రకటన బోర్డులు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇస్తున్నాం. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు ఉన్నాయి.చేతిలో సెల్‌ఫోన్ ఉంటే.. విద్యుత్ సేవలు మీ వద్దకే

ప్రశ్న: వినియోగదారులకు అందుబాటులో ఉన్న డిజిటల్ సేవలు ఏమిటి?

శ్రీనివాస చారి: చేతిలో సెల్‌ఫోన్, ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ప్రతి వినియోగదారుడు తాను ఉన్న చోటు నుంచే విద్యుత్ శాఖకు సంబంధించిన అనేక సేవలను పొందవచ్చు. ప్లే స్టోర్ ద్వారా సంబంధిత యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని మీటర్ రీడింగ్, విద్యుత్ బిల్లు చెల్లింపు, ఫిర్యాదుల నమోదు, దరఖాస్తుల స్థితిగతులు తెలుసుకోవచ్చు.వెబ్‌సైట్ ద్వారా కూడా మరిన్ని సేవలు, సమాచారం అందుబాటులో ఉన్నాయి. విద్యుత్ అంతరాయాలు, ఇతర సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్‌తో పాటు అనేక డిజిటల్ సేవలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చాం. 24/7 సేవలు అందుబాటులో ఉంటాయి

ప్రశ్న: వినియోగదారులకు మీ సందేశం ఏమిటి?

శ్రీనివాస చారి: గతంలో ఎన్నడూ లేనివిధంగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. గౌరవ విద్యుత్ శాఖ మంత్రి మన జిల్లాకు చెందినవారు కావడంతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పలు సూచనలు చేస్తున్నారు.వినియోగదారులు తమ సమస్యలను డిజిటల్ సేవల ద్వారా విద్యుత్ శాఖ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కోరుతున్నాం. విద్యుత్ సేవలు 24 గంటలు, 7 రోజులు అందుబాటులో ఉండేలా శాఖ చర్యలు చేపడుతోంది అని ఎస్ఈ శ్రీనివాస చారి తెలిపారు.